# విముక్తి

## చందక రాజా రామమోహనరావు

అమావాస్య లాంటి గ్రామంలో కొడిగట్టిన దీపంలా ఓ గుడిసె. గుడిసె బయట కాలు గాలిన పిల్లిలా సింహాచలం. లోపల పైడి తల్లి మూలుగులు. మధ్య మధ్య "అమ్మో చత్తున్నాన్రాయ్, దేవుడా రచ్చించరోయ్" అనే ఆర్తనాదాలు కూడా వినిపిస్తున్నాయి. ఏమీ చెయ్యలేని సింహాచలం. ఆర్తనాదాల స్థాయి పెచ్చుతోంది ధర్మామీటరులోని పాదరసంలా. సింహాచలానికేమీ తోచలేదు. ఇరుగుపొరుగు ఆడాళ్లను పిల్చుకొచ్చేడు

"పైడితల్లికి కాన్పు కట్టంగా వుందిరా!ఇక్కడుంటే ఏపీ లాబం నేదు పట్నం ఎల్లి పెద్దాసుపత్రిలో చూపించాలి బీగా ఎల్లరా" వెంకమ్మ ఉచిత సలహా.

"ఎలా అత్త! చేతిలో దమ్మిడీ నేదు పట్నమంటే మాటలా! మందులు, డాకటేర్లు, కరుసు పని"

"అలాగని నిండు పెనాలు తీసుకుంటామా!మునసబుగారి బండి కట్టికెల్లి సర్కారాసుపత్రిలో జేర్పించు. పైసలక్కర్లేదు. అన్నీ ఆల్లే చూసుకుంటారు' పాలూ, రొట్టీ ఆల్లే యిత్తారు. సన్నబియ్యం అన్నం కూడా ఎడ్తారు. ధైర్యం చెప్పింది. అవూర్లో సన్నబియ్యం ప్రెసిడెంటు, మున్సబుగారూ తప్ప ఎవ్వరూ తినరు. తినరు అంటే సహించక కాదు భరించలేక. అరక్క కాదు. దొరక్క

క్షణాల మీద బండి సిద్ధమైంది. ఇరుగుపొరుగు తలో కొంత పోగు జేసి వంద రూపాయల దాకా సింహాచలం చేతిలో పెట్టేరు. డబ్బులు బొడ్లో దోపుకున్నాడు చీకట్లను చీల్చుకుంటూ–వెల్తురును వెదుక్కుంటూ బండి పట్నం బయల్దేరింది.

గవర్నమెంటు వారి ఆసుపత్రి. అంటే ప్రజల ఆసుపత్రి ఆవరణంతా చిన్నకార్లు, స్కూటర్లు – సైకిళ్లు – రిక్షాలతో నిండిపోయింది. స్టెతస్కోపులు విలాసంగా పచార్లు చేస్తున్నాయ్ ఇస్త్రీ గౌనులు మాసిపోకుండా జాగ్రత్తపడుతున్నారు నర్సమ్మలు. బీడీలు కాల్చుకుంటూ వార్డ్‌బాయ్‌లు.

యీ హడావిడి చూస్తే సింహాచలానికి భయం పుట్టింది. స్వేచ్ఛగా అడవిలో తిరిగే పెద్దపులిని బోనులో పెట్టి సర్కసు చేయిస్తున్నట్లుంది అతని పరిస్థితి.

"భయంకరమైన బాస్ ముందు కొత్తగా ఉద్యోగంలో చేరిన ఎల్డీసీలా

"బిర్లా కంపెనీ మేనేజరు ముందు బీడీ కొట్టు బాబులా

"ముఖ్యమంత్రి ముందర పంచాయతీబోర్డు ప్రెసిడెంటులా

"అధిష్టాన వర్గం ముందు సామాన్య కార్యకర్తలా – వుంది అతని పరిస్థితి. అంతలోనే తమాయించుకున్నాడు. ఇంత మంది పెద్దోళ్లుండగా తన పెళ్లాని కొచ్చిన భయం లేదన్న ధీమా అతని భయాన్ని కొంచెం పక్కకు నెట్టింది కాని అంత పెద్ద ఆసుపత్రిలో పైడి తల్లిని ఎక్కడకు తీసుకెళ్లాలో తెలీడం లేదు ఎవర్ని పంకరించాలన్నా బెరుకుగా వుంది. అంతా తనెదుట నుంచే కదిలిపోతున్నా ఎవర్ని అడిగే ధైర్యం లేదు నిముషాలు గడిచిపోతున్నాయ్.

పైడి తల్లి మూలుగులు క్షణక్షణానికి పెరిగిపోతున్నాయ్. మధ్యతరగతి వాడి అప్పుల్లా.

తెగించక తప్పదనుకున్నాడు. ఒక తెల్ల గౌను నాపేడు

"అమ్మగారూ! మా ఇంటిది పురిటి నొప్పుల్తో బాధ పడ్తంది. డాకటేరు బాబు ఎక్కడుంటారు. అమాయకంగా అడిగేడు బెదురుతూనే.

ఖూనీ రాగాలు తీసుకుంటూ వెళ్తున్న తెల్లగౌను నల్లపాప ఒక క్షణం ఆగింది. అతన్ని ఎగాదిగా చూసింది.

నొప్పులు తన పెళ్లానికైతే తనను చూడ్డం ఎందుకో అతని కర్థం కాలేదు. అయినా ఆ ముక్క తను పైకి అనలేదు. గౌను పాప కూడా ఏమీ అనలేదు. చేత్తో ఒక వైపు చూపిస్తూ మళ్లీ రాగం (రాగం పేరు కాదు, పాత రాగం) తీసుకుంటూ తన భారీ శరీరాన్ని ముందుకు తోసుకుంటూ వెళ్లిపోయింది.

*　　　*　　　*

అది పురుళ్ల వార్డు. బయట బల్లలున్నాయ్ బల్లలనిండా నల్లులు బల్లలపై కాబోయే పిల్లల తల్లులూ వున్నారు సింహాచలం నెమ్మదిగా లోపలకు వెళ్లబోయేడు.

"ఏయ్ ఆగు. ఏంటా హడావిడి. బుద్ధిలేదూ. వార్డులో పేషెంట్లున్నారు" ఒక చీర తల్లి చెయ్యి అడ్డం పెట్టి మరీ ఘింకరించింది. వార్డులో పేషెంట్లు కాక పెళ్లికొడుకులుండరని ఆవిడకూ తెలుసు.

"డాకటేరుగోరు కావాలమ్మా! పైడితల్లి నొప్పులు బరించనేకపోతా వుంది.

"అయితే. ఎప్పుడు బడితే అప్పుడు వెళ్లడవేనా? డాక్టరుగారు లోపల పేషెంట్లను చూస్తున్నారు. కాస్సేపు నిలబడు. సాధ్యమైనంత చికాకు ప్రదర్శించింది చీరెతల్లి చేసేదిలేక ఆగిపోయేడు. ఎంత సేపైనా డాక్టరు బయటకు రాడు చీరెతల్లి తనని లోపలకు వెళ్లనీయదు. పైడితల్లి మూలుగులు పై స్థాయికి వెళుతున్నాయ్. ఏపీ తోచక బిక్కచచ్చిపోయి నిలబడిపోయేడు.

పక్కనున్న ఆసామీ సింహాచలాన్ని కనిపెడ్తూనే వున్నాడు. నెమ్మదిగా దగ్గర కొచ్చి భుజం మీద చెయ్యేసేడు.

"నీకు బొత్తిగా ఆసుపత్రిలో అనుభవం లేనట్లుంది. ఇలా దిగాలుగా నిలబడితే ఎలా? యిక్కడ పనులు జరగాలంటే డబ్బులు కావాలి. లేదా పలుకుబడైనా కావాలి. ఆ రెండూ లేకపోతే యిక్కడ పలికే దిక్కుండదు. అవి వుంటే యిక్కడ డాక్టర్లే కాదు, కుర్చీలు, బల్లలు కూడా పలుకుతాయ్. ఆ గుమ్మం దగ్గర "హిడింబి" ముక్కు ఆమె "ఆయా" ఆ చేతిలో అయిదు రూపాయలు పెట్టు నీకు ప్రవేశం దొరుకుతుంది" శ్రీకృష్ణ పరమాత్ముడిలా గీతోపదేశం చేసాడు.

"ఈ యిసయాలన్నీ మీకెలా తెలుసు? అదేదో రోదసి రహస్యంలా వుంది అతనికి. సమాధానంగా పెద్ద వేదాంతిలా చిన్న చిరునవ్వు నవ్వేడు. పిచ్చోడా! యీ ఆసుపత్రిలో నాలుగు నెలల అనుభవం నాది.

నెమ్మదిగా చీరతల్లి దగ్గరకెళ్లేడు సింహాచలం.

"ఎన్నిసార్లు చెప్పాలయ్యా నీకు. బయట నిలబడమంటే మాటి మాటికి వస్తావేం". చిరాకు వ్యాల్యూమ్ యింకాస్త పెంచింది.

సింహాచలం బదులు చెప్పలేదు. బొడ్లో చెయ్యి పెట్టేడు. చేత్తో తీసి చీర తల్లికందించేడు. పూనకం ఒచ్చినట్లయిందావిడగారికి. నువ్వు మనిషివా? గొడ్డువా? నేనెవర్ననుకున్నావ్? ఎంగిలి చుట్టిస్తావా? అగ్గి మీద గుగ్గిలమైంది

అప్పటికి గాని తన పొరపాటు అర్థంకాలేదు. రాత్రి సగం కాల్చి దాచుకున్న చుట్టపీక పొరపాటున చేతికొచ్చింది.

'సెమించడమ్మా! తప్పయి పోయింది.' చుట్టపీకను తిరిగి భద్రంగా దాచుకున్నాడు. ఈసారి ఒళ్ళు దగ్గర పెట్టుకున్నాడు అయిదు రూపాయల

నోటు తీసి చేతికిచ్చేడు. దాంతో చిరతల్లి అమావాస్య మొగంలో మతాబులు వెలిగై. పూనకం తగ్గి, చుట్టూ ఒకసారి చూసింది నోటుకేసి మూడు సార్లు చూసింది జాగ్రత్తగా జాకెట్టులో తుల్లో దోపుకుంది. అప్పుడే సింహాచలం జాకెట్టులోకి చూచేడు. పది పైసల నాణెం దగ్గర్నుంచి పది రూపాయల నోటు వరకూ వున్నాయి కష్టబ్యాంకులావుంది నెమ్మదిగా చిరెతల్లి దారి తొలిగింది

"జాగ్రత్తగా లోపలికెళ్ళు హడావిడి చెయ్యకు డాక్టరుగారు పనితొందర్లో వుంటె పలకరించకు. పక్కనే నిలబడు. ఆయన పిలిస్తేనే పలుకు. వినయంగా మాట్లాడు. కొత్తగా కాపురానికి వెళుతున్న కూతురికి చెప్పినట్టు అన్ని జాగ్రత్తలూ చెప్పింది.

ఎవర్నయినా అడుగు ఏం మనుష్యులో ఏంటో బొత్తిగా యింగితం వుండదు.

బుర్ర గోక్కుంటూ బయట కొచ్చేడు సింహాచలం ఇంతలో అక్కడికి ఒకతను హడావిడిగా వచ్చేడు. కాకి నిక్కరు, తెల్ల చొక్కా వేసుకున్నాడు. నల్లగా తుమ్మమొద్దులా వున్నాడు. తలదువ్వుకోలేదు. వెంట్రుకలు చిందర వందరగా వున్నాయి. వచ్చి రాగానే –

"ఏంబాబూ! కేసేంటి? సర్జికలా? మెడికలా? సర్జికల్ అయితే కృష్ణమూర్తిగారు మెడికల్ అయితే రామమూర్తిగారు. అన్ని విషయాలూ నాకొదిలెయ్యండి నాకు ఇరవై రూపాయలు. డాక్టరుగారి కెంత యిచ్చుకుంటారో – ఆయనా– మీరూ మాట్లాడుకోండి అయిదవ తరగతి విద్యార్థిలా పాఠం గడగడా వప్పజెప్పేసాడు

సింహాచలానికి ఒక్క ముక్క కూడా అర్థంకాక పిచ్చి చూపులు చూశేడు. ఇంతలో మళ్ళీ మొదటి ఆసామి వచ్చేడు.

'కంగారు పడకు తమ్ముడు! ఇక్కడ డాక్టర్లందరికి యిలాంటి బ్రోకర్లుంటారు వీళ్ళు కేసులు అప్పజెప్పి డబ్బులు ముట్ట జెప్పిస్తారు. యీ బ్రోకర్లు అవసరం యిక్కడ వైద్యానికి చాలా వుంది. పేషెంట్లకూ– డాక్టర్లకూ మధ్య యీ బ్రోకర్లు ఆనకట్ట లాంటి వారు." చెప్పడం పూర్తిజేసి చిన్న నవ్వు నవ్వేడు.

సింహాచలానికి దంతా అయోమయంగా వుంది. తను పని జేసే మురాలోనో– సంతలో గొడ్లు అమ్మేచగ్గరో – పక్కఊర్లో "నూకాలమ్మ కంపెనీ లోనో బ్రోకర్లుంటారని తెలుసుగాని యీ డాక్టర్లకు బ్రోకర్లెవిటో చచ్చినా తనకు అర్థంకాలేదు యీనాటికి చచ్చినా అర్థంకాని విషయాలు అతనికి చాలా వున్నాయి–

'మద్రాసులో వుండే సినిమా వాళ్ళు తడికెల హాల్లో ఎలాకనిపిస్తారో'

కాపుసారా అమ్ముకొనే ఎంకడు ఎమ్మెల్యే అయిపోయి తడుపరి వెంకటేశ్వర రావుగారు"గా మారిపోయి– పదెకరాల నిమ్మతోటకూ– పట్నం నుంచి తెచ్చిన చిన్నదానికి ఎలా యజమానై పోయాడో

ఊళ్లో ఎవడో కన్నయ్యకు ఓటేస్తే ఢిల్లీలో



"ఏమయ్యా! నీకు బుద్ధుందా?" పైడితల్లిని పరీక్షించగానే డాక్టరుగారి మొదటి ప్రశ్న తనకు బుద్ధి లేక పోవడానికి కారణం పైడితల్లికి కడుపు రావడమో– ఆసుపత్రికి తీసుకురావడమో అర్థంకాలేదు సింహాచలానికి

"యీవిడ పరిస్థితి బాగా ముదిరి పోయింది ఎప్పుడో తీసుకు రావాల్సింది. ఆలశ్యం చేస్తే ఊరికె చికాకుపడ్డం తప్ప ఏంచెయాలో చెప్పటం లేదు

బచోణ్ణా రప్పించాలి. పరమ పెబువులు.

సరేలె ఏ ఏ లోకి వెళ్లి చీటి రాయించుకురా

సిటీ ఎక్కడ రాత్తారండి"

నాతలకాయ వర్గం. వెళ్లవయ్యా వెళ్లి

ఇందిరమ్మ గద్దెక్కిడ వేంటో" సింహాచలానికి యీనాటికీ తెలీదు. తెలీని వాటి గురించి తలబద్దలు కొట్టుకోవడం తనకిష్టం లేదు "ఇంతకి యిప్పుడేం చెయ్యడం " అన్నట్టుగా చూసెడు ఆ ఆసామికేసి సమాధానంగా చిన్ననవ్వు విసిరెసాడు. నేనున్నానని అభయమిచ్చెడు తన పేరు కొటేశ్వర్రావన్నాడు, ఊరు ఏలేశ్వరం అన్నాడు. పెళ్లానికి 'క్షయ' అట. యిక్కడ జేర్చి నాలుగు నెలలైందట సూపర్నెంటు దగ్గర్నుంచి గేటు జవాను వరకూ అంతా మనం ఎంత చెప్తే అంత అన్నాడు 'నాతోరా' చక్రం తిప్పేస్తానన్నాడు. బ్రోకరు కేసి ఉరిమి చూసెడు యీకేసు లాభం లేదనుకొని బ్రోకరుపక్కకు జారుకున్నాడు.

కొటేశ్వర్రావు చూపులకే బ్రోకరు పారిపోవడం సింహాచలానికి ఆశ్చర్యం వేసింది. ఆ సమయంలో కొటేశ్వర్రావు విశ్వరూపంతో శ్రీకృష్ణుడిలా కనిపించేడు మౌనంగా కొటేశ్వర్రావుని అనుసరించెడు.

. .

చెట్టు రాసే దగ్గఱ ఒక డాక్టరు– నర్సు ఉన్నారు డాక్టరు నెమ్మదిగా ఏదో గొణుగుతున్నాడు. నర్సు ఒయ్యారంగా– మెలికలు తిరిగి పోతోంది కిలకిల నవ్వుకుంటూ కువకువలాడుతోంది

"వీళ్లిద్దరూ మొగుడూ–పెళ్లాలా?

"నీమొగ్గం. ఏవీకారు. డాక్టరు–నర్సు– ఆడమగ– అంతే"

"మరి అంత యిదిగా ఉన్నారేంటి? సింహాచెలం కఠంలో అమాయకత.

"అలావుండాలి మరి. అలాంటి అవగాహన వుంటుంది ఉండాలి. అది వృత్తి ధర్మం.

'కలిసి–మెలిసి– ఆడుతూ– పాడుతూ తుళ్లుతూ కేరింతలు కొడ్తూ మధ్య మధ్యలో రోగులకు సేవచెయ్యాలి" అదికత. మెత్త మెత్తగా మందలించేడు కొటేశ్వర్రావు తనకు తెలీని వాటి లిష్టులో దీన్ని కూడా చేర్చుకున్నాడు.

కొటిశ్వర్రావు చొఱవగా లోపలికెళ్లి– రెండు నిముషాలు మాట్లాడి తిరిగొచ్చెడు

"పది రూపాయలియ్యి" చెయ్యి జాపేడు

"ఎందుకు? మంచానికి ఆదా? సింహాచలానికనుమాన మొచ్చింది.

'అద్దె కాదు నీ తలకాయ. ఇది లాడ్జింగనుకున్నావా మంచాలు అద్దెకివ్వడానికి. ఇక్కడ అద్దెలుండవు మామూళ్లుంటాయి."

"మామూళ్లు యివ్వక పోతే పైడితల్లిని జేర్చుకోరా?"

'చచ్చు ప్రశ్నలు వెయ్యకు ప్రతిపక్ష సభ్యుడిలా– ఆయన సీమ చదువులు చదివిన పెద్ద డాక్టరు గారు. పది హెనొందలు జీతం నీ ముష్టి పదిరూపాయలు లెక్కా?'

అంత డాకటేరుగార్కి తన ముష్టి పది ఎందుకో

# విముక్తి

తెలీక పోయినా . పది రూపాయలూ చేతిలో పెట్టేడు.

డాక్టరు గారిచ్చిన చీటి చేతిలో పట్టుకొని. శల్యూట్ కొట్టి కొటేశ్వర్రావు పులి లాగ నడుచుకుంటూ వచ్చేడు.

పిల్లిలాగ సింహాచలం వెంట నడిచెడు.

"సిస్టర్! యీవిడకు ఆపరేషను జేసి బిడ్డను తియ్యాలి. రేపు ఉదయమే ఆపరేషను . అన్నీ సిద్ధం జెయ్యడం" పైడితల్లిని పరీక్షించిన డాక్టరు నర్సుతో చెప్పి కోటు సర్దుకుంటూ వెళ్లిపోయెడు.

తెల్ల గౌనులో ములక్కాడలా వేళ్లాడుతున్న నర్సు దగ్గఱకొచ్చింది. "ఆపరేషను చేసే డాక్టరు గార్కి ఏభైరూపాయలు, ఇతర ఖర్చులు ఇరవై సిద్దంగా వుంచు. నర్సు చిలక పలుకులు సింహాచెలానికి మాత్రం కర్ణ కఠోరంగా వున్నాయి–

"అన్నీ సిద్ధమే ఏర్పాట్లు కానీండమ్మా" కొటేశ్వర్రావే బదులు చెప్పేడు.

"తొందఱపడకు. నాదగ్గఱ డబ్బులేదు" సింహాచలం అడ్డమొచ్చేడు.

సింహాచెలాన్ని దూరంగా లాక్కెళ్లేడు. 'పిచ్చి సన్నాసి! డబ్బు లివ్వక పోతే ఆపరేషను చెయ్యరు. నీ పెళ్లాం దక్కదు' ఇది ఆసుపత్రి. అన్నసత్రం కాదు తెలిసిందా?

"సర్కారొల్లు జీతాలిత్తారు. యిది దరమాసుపత్రి మామూళ్లెందుకివ్వాలి?"

కొటేశ్వర్రావు తెరలు తెరలుగా నవ్వేడు. ఆనవ్వులో నువ్వే యుగానికి చెందిన మనిషివేనా అనే అర్థం ధ్వనించింది.

"ఇది కలియుగం కాదు. మామూళ్ల యుగం. వసూళ్ల యుగం. నువ్వు యిల్లు అమ్ముకొని పెళ్ళిచేసుకోవచ్చు. ఒళ్లు గుల్ల జేసుకొని పెళ్లాన్ని పోషించవచ్చు. అయితేనేం – కొత్త చీర తెచ్చిన్రోజ నీ పెళ్లాం జయమాలినై పోతది. లేకపోతే శ్రీరంజని అవతారమే. పై ఆదాయం మహిమ అలాంటిది. పాలు తెల్లగా వుండటం – నీరు పల్లంలో కేవెళ్లడం ఎంత మామూలో – మామూళ్ళు కూడా అంత మామూలు." నా మాటలు బుఱ్ఱకెక్కుతున్నాయా? అన్నట్టు ఒక్క క్షణం ఆగి సింహాచలం కేసి చూసేడు.

అర్థమైంది అని నోటితో చెప్పకుండానే బొడ్లో కాగితాలు తీసి అందించేడు – ఆ కాగితాలు నర్సుకందించి "సరిపోయిందా" అన్నాడు.

లెక్కదేముంది లెండి అంటూనే రెండుసార్లు లెక్కెట్టుకుంది నర్సమ్మ.

"యీ పేషెంటును 24వ వార్డు జేర్చండి. పదిహేనో బెడ్. వార్డు బోయ్‌కి హుకుం జారి జేసి తన పనిలో తాను మునిగిపోయింది.

స్ట్రెక్చర్ కదుల్తోంది.

కొత్త కవిగారి కలంలా – దున్నడం చేతకాని వాడి హలంలా. గతుకుల రోడ్డుపై కొత్త కారులా – ట్యూబు పంచరైన సైకిల్లా – నెలాఖరు రోజుల్లో బడికి నడిచే పంతుల్లా – నెలలు నిండిన గర్భిణిలా – తద్దినం భోజనం చేసిన బొక్కలా – నత్త నడక నడుస్తోంది. నడిచి – నడిచి – యిక లాభం లేదు అన్నట్టు ఆగిపోయింది.

"ఎందుకాగినట్టో" సింహాచలానికనుమాన వొచ్చింది.

కొటేశ్వర్రావుకు తెలుసు ఎందుకాగిందో. అతను ఆశ్చర్యపోలేదు. అతని ఆశ్చర్యమల్లా యిప్పటిదాకా ఎందుకు ఆగలేదా అనే –

"మాకు మామూలండి" వార్డ్ బాయ్ జెయ్యి జాపేడు.

పరిస్థితి అర్థం అయిన సింహాచలం వాదించలేదు మౌనంగా కర్మ చేసే బ్రాహ్మణుడిలా విధి నిర్వర్తించేడు. నడక మళ్లీ మొదలైంది. పైడితల్లి గండం గట్టెక్కి – మనిషి మంచమెక్కింది.

"మనం కాస్త ఎంగిలిపడి, పైడిత్లకి టీ నీళ్లు పట్టుకొద్దాం, చిల్లరుందా? వార్డులో నుంచి సింహాచలాన్ని బైటకు లాక్కొచ్చేడు కొటేశ్వరరావు.

బొడ్డుకేసి దీనంగా చూపించేడు సింహాచలం.

"బయటకెళ్లి ఒక చుక్కేసుకొద్దాం. మనసు తేలికవుతాది. నిషా లేకపోతే ఆసుపత్రి వాతావరణంలో నిద్రపట్టదు."

కొటేశ్వరరావు హితవు కాదనే ధైర్యం తనకు లేదు. అందులోనూ చుక్క విషయంలో. పీకల వరకూ తాగేరు. కడుపునిండా మెక్కేరు.

"రెండో ఆటకు వెళ్దాం. వస్తావా?"

"పైడితల్లిని వదిలి నేనుండలేను. నేను రాను. నువ్వెళ్లు."

"సర్లే. ఓ రూపాయ్ పడేయ్ ... నిన్నెవరేమన్నా మన పేరు చెప్పు. నీకేం భయంలేదు." సినిమాకెళ్తూ అభయమిచ్చేడు కొటేశ్వర్రావు.

.....

ఆగు ఎక్కడికి జోరుగా పోతున్నావ్? ఆసుపత్రి గేటు కాపలావాడు చెయ్యి అడ్డం పెట్టేడు. బయటకెళ్లేటప్పుడు లేదు వీడు. యిప్పుడెక్కడ్నుంచి ఊడిపడ్డాడో అనుకుంటూ –

"మా పైడితల్లి లోపలుంది. ఎల్లాలి." వెళ్లబోయేడు.

"ఆడవాళ్ల వార్డా. పాసుందా?" చెయ్యి అడ్డం తియ్యలేదు.

"పేసా? అంటే?" ఆ మాట తొలిసారిగా విన్నట్టుంది తనకు.

"యీ టైములో పాసు లేకపోతే వెళ్లనీయరు, తెలిసిందా?" తెలియనిదాన్నే మళ్లీ చేప్పేడు.

"కొటేశ్వర్రావుగారు నాకు తెలుసు ఆయన మీతో చెప్పమన్నాడు." కంఠంలో ధీమా వుంది. కొటేశ్వర్రావు అంటే ఆరోగ్యశాఖా మంత్రో –

ఆసుపత్రి సూపర్నెంటో అన్నంత నమ్మకం వుంది అతనికి.

"కోటేశ్వర్రావా? కోటేశ్వర్రావా? పాసులేంది కుదరదు. తప్పుకో." యీసారి కాపలా మనిషి గదమాయించేడు.

"కోటేశ్వర్రావుతో చెప్పి వీడి పని చూడాలి." సింహాచలానికింకా భ్రమలు తొలగలేదు. ప్రక్కకు తప్పుకున్నాడే గాని లోపకెళ్లడం ఎలా? అతని మనసంతా పైడితల్లి మీదే – స్కూటర్లూ – చిన్న కార్లూ ప్రక్కనుంచే వెళ్లిపోతున్నాయి. కాపలావాడు శల్యూట్ కొట్టి మరీ దారి యిస్తున్నాడు. "పాసు"లంటే చిన్నకార్లూ – స్కూటర్లూ అనుకున్నాడు. తన ఎడ్ల బండిని దూరంగా విప్పేసినందుకు చాలా బాధపడ్డాడు. ఏదో ఒకటి ఎక్కితేనే గాని లోపలకు వెళ్లనివ్వరని తన అభిప్రాయం.

యీ లోపు ఒక బుష్‌కోటు బాబు" లోపలికెళ్లబోయేడు. గేటు మనిషి మామూలుగానే అడ్డం పెట్టేడు. బుష్‌కోటుబాబు జేబులో చెయ్యి పెట్టి చిల్లర తీశేడు. కాపలా మనిషి చిల్లర తీసుకొని జేబులో వేసుకున్నాడు. శల్యూట్ కొట్టి దారి తొలిగేడు.

పాస్ అంటే యిప్పుడర్థమైంది సింహాచెలానికి. తెర తొలిగింది. బొడ్డు తడిమితే అర్ధరూపాయ బిళ్ల తగిలింది. దాన్నందుకొని గేటు మనిషి ముసి ముసిగా నవ్వేడు. పాస్ అంటే యిప్పటికైనా అర్థమైనందుకు ... పద్మవ్యూహంలో సింహాచెలం జొరబడ్డాడు.

సింహాచలానికి నిద్ర రావడం లేదు. ఆసుపత్రుల్లో మందులు లేకపోయినా – పేషెంట్లకు మంచాలు లేకపోయినా, దుప్పట్లు శుభ్రంగా లేకపోయినా, ఆ ప్రాంతాల్లో మానవత్వం, దయాదాక్షిణ్యాలకు చోటు లేకపోయినా, దోమలకు మాత్రం లోటుండదు. యీ దేశంలో ఏం లేకపోయినా ఆకలికి లోటు లేనట్లు వరండాలో కొంతమంది దోమల్ని తోలుకుంటూ చప్పుళ్లు చేస్తూ వచ్చే నిద్ర కూడా పారిపోతోంది. కొంతమందికి మాత్రం ఆ శబ్దాలు రేడియో సంగితంలా పనిచేస్తూంది. సింహాచలం కప్పుకేసి చూస్తూ జాగరణ చేస్తున్నాడు.

నైట్ డ్యూటీ "స్టాఫ్" నర్సు డ్యూటికి వచ్చింది. కాస్సేపటికి "రాయల్ నర్సు వచ్చింది. ట్రయినీ నర్సులను "రాయల్" నర్సులంటారు. వాళ్లను స్టాఫ్ నర్సుల క్రింద వేస్తారు ట్రయినింగుకు.

"గుడ్‌నైట్ స్టాఫ్" రాయల్ నర్సు విష్ చేసింది.

సమాధానంగా చిరునవ్వొకటి విసిరేసింది స్టాఫ్ నర్సు. నర్సులు కూడా నవ్వుతారా? అంటే నవ్వుతారు అప్పుడప్పుడు అవసరంకొద్దీ. ఆ నవ్వు దేవతా వస్త్రాల్లా అందరికీ కనిపించకపోవచ్చు, వినిపించకపోవచ్చు అంత మాత్రాన నవ్వరంటే అన్యాయం ... "డాక్టర్ల రాతలు మందుల కొట్టోడికే

# విముక్తి

ఎరుక" అన్నట్లు నర్సుల నవ్వులు కూడా కొందరికే తెలుస్తాయి. గుంటూరులో ఆ మధ్య ఒక రెడ్డిగారు తనకు పాముల భాష "తెలుసన్నాడు. ఆ భాషలో పాములతో మాట్లాడి వాటిని చెప్పు చేతల్లో వుంచుకోవచ్చు" అన్నాడు. అలాగే నర్సులకుకూడా ఒక భాష వుంది. వాళ్లలో నవ్వడమే చేతకాని వాళ్లూ వుండొచ్చుకూడా. వాళ్లు ధృతరాష్ట్రుడు పుట్టుకతోనే కళ్లు లేకుండా పుట్టినట్లు – పుట్టుకతోనే నవ్వు లేకుండా పుట్టేరని కాదు. వృత్తిని బట్టి కొందఱు అలా మారిపోతారు. వాళ్లకు నవ్వు – లవ్వు తెలీదని కాదు. రోగుల మధ్య – శవాల మధ్య – ఏడుపుల మధ్య వాళ్లు బండబారిపోతారు.

అంతేకాదు. నర్సులమ్మలు మాటిమాటికి నవ్వకూడదు. పబ్లిక్‌లో యిదైపోతారు. అందుకే నవ్వుల్ని కూడా వాళ్లు దాచుకుంటారు బంగారంలా.

అందులోనూ – రిక్షావోణ్ణి చూసి పోలీసోడు నవ్వకూడదు. నవ్వితే "యివాళ చిలక కొట్టుడెంత గురూ" అంటాడు.

భక్తుణ్ణి చూసి పూజారి నవ్వకూడదు. నవ్వితే "అయ్యగారూ, పచ్చడి చేసుకుంటాను కొబ్బరి చిప్ప యిప్పించండి" అంటాడు. కొంతమందిని చూసి కొంతమంది నవ్వకూడదు. అది వృత్తి రహస్యం.

"అమితాబచ్చన్ ఆరోగ్యం ఎలా వుంది?" స్టాఫ్ అడిగింది.

"ఈ రోజే కళ్లు తెరిచేడట స్టాఫ్!" రాయల్ నర్సు సమాధానంలో వినయంతోబాటు స్టాఫ్‌కు తేలియంది తనకు తెలుసు అనే గర్వం కూడా తొంగి చూచింది, ఒంట్లో వంపుల్తోపాటు

"అమితాబ్ గురించి, దేవాలయాలు. మశీదులూ, చర్చిల్లో కూడా ప్రార్థనలు చేయిస్తున్నారట. తమ హీరో ఆసుపత్రిపాలైనందుకు యిద్దరమ్మాయిలకు గుండె ఆగిపోయిందట. ఒక కుర్రాడికి పిచ్చెక్కిందట. అతనికి మా రక్తం యిస్తాం - ప్రాణం యిస్తాం అని పోటీలు పడుతున్నారట. అతని భార్యకూ – బంధువులకూ కూడా ఛాన్సు యివ్వకుండా వాళ్ల వంతు కూడా వీళ్లే ఎడతెరపి లేకుండా ఏడుస్తున్నారట ..." యిలా తనకు తెలిసినవీ – తెలియనివీ ఊహించినవీ కలిపి చెప్పుకుపోతోంది హుషారుగా.

"అమ్మా! మా ఆడది నిద్దరోవడంలేదు. శానా బాధపడిపోతన్నాది. తవరు ఒక్కసారి రాండమ్మా –" సింహాచలం బెరుకుగానే పిలిచేడు.


"వీడెవడు పానకంలో పుడకలా?' అని అర్థం వచ్చేటట్లు తీక్షణంగా చూసింది

"అమితాబ్ చావుబ్రతుకుల్లో వుంటే వీడి గొడవేంటి?" స్టాఫ్ చూపుల్లో అసహనం తప్ప తీక్షణత లేదు.

"ఇంతకీ అమితాబ్ కోలుకుంటాడా!"

ఆమెకు అమితాబ్ అంటె చచ్చేంత క్రేజ్. చదువుకొనేటప్పుడు తను హేమమాలినిలా భావించేది తనకు కాబోయే భర్త ధర్మేంద్రలా వుండి చిన్న కారూ – షోకైన యిల్లూ – ఘూర్కా – కుక్క పిల్లా – యిలా పంచరంగుల కలలు కనేది. కాని యిప్పుడు యీవిడ భర్తకు అవేమి లేవు ఒక్క సైకిలు షాపు తప్ప. యీమెను కార్లో ఎక్కించుకుని షికార్లు తిప్పడు. కాస్త మందెక్కువైనప్పుడు వీపు విమానం మోత మోగిస్తాడు. అందుకే ఆవిడగార్కి మొగుడిలో సినిమా హీరో కనిపించక సినిమా హీరోల్లో మొగుణ్ణి వెతుక్కుంటుంది.

"ఏమో స్టాఫ్! ఆయన త్వరగా కోలుకోవాలి. ఆయన మనాసుపత్రిలో చేరినా బాగుణ్ను. అతనికి సేవలు చేసుకొనే అదృష్టం మనకు దక్కేది ఉత్తర భారతంలో పుట్టకపోవడం మన దురదృష్టం". రాయల్ నర్సు ప్రస్తుతం కలల స్టేజిలోనే వుంది.



అప్పుడప్పుడు బాయ్ ఫ్రెండ్స్‌లో ఆవిడ సినిమా హీరోల్ని దర్శిస్తుందని చెప్పకూడదు. కారణం ఆమె యింకా "మిస్సే" కాబట్టి.

"ఒకమారొచ్చి సూడండమ్మా! నా పెళ్లాం గిల గిలలాడిపోతాంది". సింహాచలం రిమైండర్.

"చంపేస్తున్నావయ్యా! ఛీ ... వెధవ ఉద్యోగం. కష్టంలేదు సుఖంలేదు. విసుక్కుంటూ లేచింది స్టాఫ్. సుఖం అంటే ఆమె భాషలో అమితాబ్ గురించి కలలు గనడం. కష్టం – అంటే అతనికి జబ్బు చేయడం ...

....

పైడితల్లికి ఆపరేషన్ చేసి బిడ్డను తియ్యాలి. రక్తం ఎక్కించాలి. పైడితల్లిని పరీక్షించి డాక్టరుగారు తీర్పు చేప్పేరు.

"తప్పకుండా ఎక్కించండి బాబయ్యా! ఎలాగైనా దాన్ని కాపాడండి."

"రక్తం కొనుక్కోవాలి. వెంటనే పట్రా!"

రక్తం కొనడవా? ఇదేంటి? అదేవన్నా బియ్యమా బట్టలా కొనుక్కోడానికి పొలం– పుట్ర – నగ - నట్ర కొనుక్కుంటారు. ఎవరైనా మందులు కొనుక్కుంటారు గాని రక్తం – మాంసం – కొనుక్కోవమేంటి? రక్తం ఏ కొట్లో అమ్ముతారు. అమ్ముకోడానికి అదేవన్నా, కోడా – అవా – మేకా? సింహాచలం మెదడులో ఆలోచనలు కందిరిగల్లా

## ఉపమానాలు

మట్టిబొమ్మలు మాట్లాడవు
మందారాలూ మాట్లాడవు
మమతల మందాకినిలో మునిగిన
మనసు లెప్పుడూ మాట్లాడవు
మౌనం తృప్తికి ఉపమానం
మాట అసంతృప్తికి కొలమానం.

–డా. నెల్లుట్ల

## విముక్తి

ముసిరేయి.

"బాబయ్యా! పోనీ నా పెళ్లానికి నా రక్తం ఎక్కించండి'

వెంటనే పరీక్షలు జరిగేయి. మీ గ్రూపులు వేరు. నీ రక్తం పనికిరాదు. ఆపరేషన్ వెంటనే చెయ్యాలి. లేకపోతే బ్రతకదు. తర్వాత నీ యిష్టం. డాక్టరు మరో పేషెంటు దగ్గఱకి జరిగేరు.

ఉన్న ఆశ కాస్త ఉడిగిపోవడంతో ఏం తోచక తల పట్టుకుని ఉండిపోయేడు సింహాచలం. అతని బుర్రలో కోటేశ్వర్రావు మెరిసాడు.

"ఏ గ్రూపు రక్తం కావాలన్నా "బ్లడ్ బ్యాంకు"లో దొరుకుతుంది. కొనుక్కోవాలి. నీ దగ్గర డబ్బుందా?"

"లేదు. ఉన్నదంతా నిన్ననే అయిపోనాది. సేతిలో సిల్లి గవ్వ నేదు".

"చిల్లి గవ్వకు రక్తం అమ్మరు. సేకోడిలు కూడా యివ్వరు. ఒక పని చెయ్యి. నీ రక్తం అమ్మి ఆ డబ్బుల్తో నీ పెళ్లానికి రక్తం కొందాం."

గొడ్లు అమ్మకంలా – యీ రక్తం అమ్మడం – కొనడం ఏవిటో తెలీకపోయినా అతణ్ణనుసరించక తప్పలేదు.

పైడితల్లికి రక్తం కొని వగర్చుకుంటూ వచ్చేడు. మంచం మీద పైడితల్లిని తట్టి లేపాడు. కాని ఎంత తట్టినా లేవడంలేదు.

పైడితల్లి లేవదనీ – ఏ మందులూ అక్కర్లేని – మరో లోకాలకు వెళ్లిపోయిందని గ్రహించడానికతనికెంతో సేపు పట్టలేదు కళ్లల్లొంచి నీళ్లు రాలేదు.

యీసారి సింహాచలం ఏడవలేదు. విరక్తిగా నవ్వుకున్నాడు పైడితల్లికి యీ ఆసుపత్రి నుంచి 'విముక్తి" కలిగిందని. □

## అంకితం

స్నేహంలోని తియ్యదనాన్ని పూర్తిగా రుచి చూపించిన మా చిట్టంశెట్టి వీర్రాజుకు –

రచయిత




నూతన యవ్వనం పొందండి! సంతాన వంతులు కండి. చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్కలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేక పోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

"క్యాంపులు": ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6–30 గం. వరకు. ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో 'రాజమండ్రి' హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్,
పార్కురోడ్, గుడివాడ - 521301
ఫోన్స్ : 522 & 540




ధర రు.45/- (పోస్టేజితో సహా)
ఇంగ్లీషులో ప్రింటు చేయుటకు, తయారు చేయుటకు చక్కటి రూప కల్పన
• రబ్బరు స్టాంపులు
• విజిటింగ్ కార్డులు
• లెటర్ పాడ్స్
వి. పి. పార్శిల్ కొరకు దయచేసి వ్రాయండి

Young India Trading Corporation
161/1, Mahatma Gandhi Road. Calcutta-700007.